Press Release

**Wavin India Holdings Private Limited**

**Address (Registered office)**
Saket District Centre, District
Mall Sector 6, Pushp Vihar
New Delhi, 110024, India

**Internet**
www.wavin.co.in

**E-mail**
wavinindia@wavin.com

## మరో తయారీ కేంద్రం స్వాధీనంతో
## భారతదేశంలో ఉనికి విస్తరించిన వావిన్

భారత్, 25 అక్టోబర్ 2021: నిర్మాణరంగం, మౌలిక వసతుల పరిశ్రమకు వినూత్న పైప్స్, ఫిట్టిం గ్స్ సొల్యూషన్ ప్రొవైడర్ అయిన వావిన్ తాజాగా రాజస్థాన్ లోని నీమ్ రానా లో డ్యూరా-లైన్ నుంచి ఒక నూతన తయారీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకుంది. తెలంగాణ లోని హైదరాబాద్ లో ఒక తయారీ కేంద్రాన్ని వావిన్ ఇటీవలే స్వాధీనం చేసుకుంది. భారతదేశంలో 2021లో కంపెనీకి ఇది రెండో స్వాధీనం. నేల లోపల ఉపయోగించే అధునాతన వాటర్ & గ్యాస్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్, నేల పైన ఉపయోగించే సీపీవీసీ, యూపీవీసీ, ఎస్ డబ్ల్యూఆర్ పైప్స్ విని యోగాలకు సంబంధించి పెరిగిపోతున్న డిమాండ్ ను తట్టుకునేందుకు కంపెనీ స్వాధీనాల బాట పట్టింది.

భారత్, ఏపీఏసీ మార్కెట్లలోకి విస్తరించాలని వావిన్ సంకల్పించింది. అందులో భాగంగానే ఈ రెండో ప్లాంట్ స్వాధీనం చోటు చేసుకుంది. భారతదేశ ప్రభుత్వ మేక్ ఇన్ ఇండియా కార్యక్ర మం పట్ల కంపెనీకి గల కట్టుబాటును ఇది పునరుద్ఘాటిస్తుంది. మరీ ముఖ్యంగా ఉత్తర భార తదేశంలో పెరిగిపోతున్న పట్టణ జనాభాకు సుస్థిరదాయక పరిష్కారాలు అందించుందుకు ఈ పెట్టుబడులు ఎంతో ముఖ్యమని కంపెనీ భావిస్తోంది.

అత్యుత్తమ పారిశ్రామిక విధానాలను అనుసరించే నీమ్ రానా ప్లాంట్ నేల కింద ఉపయోగిం చే అధునాతన వాటర్, గ్యాస్ ఉత్పాదనలను అందిస్తుంది. అంతేగాకుండా నేల పైన ఉపయో గించే సీపీవీసీ, యూపీవీసీ, ఎస్ డబ్ల్యూఆర్ పైపులను ఉత్పత్తి చేయడంలో కూడా ఇది పెట్టుబడులు పెట్టనుంది.

ప్లాంట్ స్వాధీనం గురించి వావిన్ ప్రెసిడెంట్ వార్టెన్ రూయెష్ మాట్లాడుతూ, "భారతదేశం లో పెరిగిపోతున్న మార్కెట్ అవసరాలను తీర్చగలిగే స్థితికి ఇప్పుడు వావిన్ చేరుకుంది. పెరిగి పోతున్న మౌలికవసతులు, పర్యావసరణపరమైన అవసరాలను తీర్చగలుగుతుంది. నీమ్

రానా, హైదరాబాద్ కేంద్రం– రెండూ కూడా విస్తృతమైన భౌగోళిక అందుబాటును అందించగ లగుతాయి. దేశంలో మా లభ్యతను గణనీయంగా విస్తరించగలుగుతాయి. మొత్తం రెండు తయారీ కేంద్రాలు, ఐదు గోదాములతో మేం ఈ మార్కెట్ వృద్ధి చోటు చేసుకుంటున్న జిల్లాల కు సమర్థంగా సేవలందించగలుగుతాం" అని అన్నారు.

వావిన్ విస్తృత శ్రేణి పీవీసీ / సీపీవీసీ /ఎస్ డబ్ల్యూఆర్ పైప్స్, ఫిట్టింగ్స్ ను స్థానికంగానే ఉత్ప త్తి చేస్తుంది. వావిన్ యొక్క వ్యయ ప్రభావపూరిత, సాంకేతిక ఆధారిత, వినూత్న, విశ్వసనీ య ఉత్పాదనలు, పరిష్కారాలు సుస్థిరదాయక అభివృద్ధికి తోడ్పడుతాయి. భారత్ లో భవి ష్యత్ సన్నద్ధక మౌలిక వసతుల అవసరాలను తీర్చగలుగుతాయి. కంపెనీ ఈ ఉత్పాదనల ను కఠిన నాణ్యత ప్రమాణాలకు లోబడి తయారు చేస్తోంది. అవి ప్రభుత్వ ప్రమాణాలకు అను గుణంగా ఉంటాయి. వినియోగదారుల అవసరాలను తీర్చేవిగా ఉంటాయి.

పంపిణీదారులు, చానల్ భాగస్వాముల ద్వారా వేలాది మంది ప్లంబర్లకు శిక్షణ ఇవ్వడం, నై పుణ్యాలు మెరుగుపర్చడం ద్వారా సానుకూల మార్పు తీసుకువచ్చేందుకు కూడా వావిన్ ప్ర యత్నిస్తోంది. తాగునీటి వ్యవస్థల ఏర్పాటు సందర్భంగా సురక్షితకు, విశ్వసనీయతకు పెద్ద పీట వేస్తూ వారు తమ విధులను నైపుణ్యంతో నిర్వహించేందుకు ఇది వీలు కల్పిస్తుంది.

ఆర్బియాలో భాగమైన డ్యూరా-లైన్ అనేది టిఎల్ -9000, ఐఎస్ఒ-9001 రేటింగ్ పొందిన త యారీ సంస్థ. టెలిక్యమూనికేషన్స్, ఎంటర్ ప్రైస్, ఎలక్ట్రికల్ మార్కెట్లలో ఉపయోగించే హై-డె న్సిటీ పాలిథిలీన్ (హెచ్ డిపిఇ) కండ్యూట్స్ ను ఇది తయారు చేస్తుంది. వావిన్, డ్యూరా-లైన్ రెండూ కూడా నిర్మాణ రంగం, మౌలిక వసతులు, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, డేటా క మ్యూనికేషన్స్ రంగాలకు స్పెషాలిటీ ఉత్పాదనలు, వినూత్న పరిష్కారాలను అందించే సంస్థ అయిన ఆర్బియాలో భాగం.

.........................................................................................................................................................

వావిన్ గురించి:

వావిన్ పలు ఖండాల్లో నిర్మాణ రంగం, మౌలిక వసతుల కల్పన పరిశ్రమలకు వినూత్న పరి ష్కారాల ప్రొవైడర్ గా ఉంది. 60 ఏళ్లకు పైగా నైపుణ్యం అండగా ఈ కంపెనీ సురక్షిత, సామర్థ్య పూర్వక నీటి సరఫరా, పారిశుద్ధ్యం, పరిశుభ్రత, శీతోష్ణస్థితి మార్పులను తట్టుకోగల నగరా లు, మెరుగైన భవనాల పనితీరు వంటి రంగాల్లో ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద సవాళ్లను ఎ దుర్కొనేందుకు కంపెనీ సన్నద్ధమైంది. వావిన్ లో మేం ప్రపంచంలో సానుకూల మార్పు తీ

సుకురావడంపై ప్రధానంగా దృష్టి పెడుతాం. ఆరోగ్యదాయక, సుస్థిరదాయక పరిసరాలను నిర్మించడాన్ని ఇష్టపడుతాం. నగరాలను భవిష్యత్ సన్నద్ధకం చేయడం, భవనాలను సౌకర్యవంతం, శక్తి ఆదా చేసేవిగా చేయడం వంటి వాటిలో నగర నాయకులు, ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు, ఇన్ స్టాలర్స్ లాంటి వారితో కలసి మేం పని చేస్తాం. వావిన్ అనేది ఆర్బియాలో భాగం. ఇది ప్రపంచవ్యాప్తంగా జీవితాన్ని అధునాతనం చేయాలనే ఉద్దేశం గల కంపెనీల సమూహం. వావిన్ ప్రపంచవ్యాప్తంగా 37 దేశాల్లో 10,500కు పైగా సిబ్బందిని కలిగిఉంది.

**For further information, please contact:**
Yogesh Kumar @Wavin India
@MSL
Angela Wu @ Wavin APAC
Emiel van den Boomen @ Wavin Global